స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ నిర్వహించగా..

టివరకు బాండ్ల ద్వారా రూ.2000 కోట్లు మాత్రమే

దుకు సన్నాహాలు చేస్తున్నది.

# చెడ్డీగ్యాంగ్ దొరికింది

- ముగ్గురు అరెస్టు.. రూ.3.50 లక్షల సొత్తు స్వాధీనం
- వీడిన 28 కేసుల మిస్టరీ




నిందితులను చూపుతూ కేసు వివరాలు వెల్లడిస్తున్న సీపీ మహేశ్ భగవత్

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** ప్రజలను భయాందోళనకు గురిచేసిన చెడ్డీ గ్యాంగ్ సభ్యులను రాచకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గుజరాత్‌లోని దాహోద్ జిల్లా గర్బాద్ మండలం సహద గ్రామానికి చెందిన ఈ ముఠాలకు సంబంధించి కరుడుగట్టిన ముగ్గురు సభ్యులను అరెస్టు చేశారు. దీంతో 28 కేసుల మిస్టరీ వీడింది. గచ్చిబౌలిలోని రాచకొండ పోలీసు కార్యాలయంలో సీపీ మహేశ్ భగవత్ వివరాలు వెల్లడించారు. మీర్‌పేట్ పోలీసు స్టేషన్ పరిధి టీఎన్‌రెడ్డినగర్‌లోని శ్రీ సాయి బాలాజీ అపార్ట్‌మెంట్‌లో గత ఏడాది నవంబర్‌లో తాళం వేసి ఉన్న ఓ ఫ్లాట్‌లో చెడ్డీ గ్యాంగ్ చోరీ చేసింది. పట్టుకునేందుకు ప్రయత్నించిన వాచ్‌మెన్‌పై వారు రాళ్లతో దాడిచేసి పారిపోయారు. ఈ దొంగలను పట్టుకునేందుకు రాచకొండ పోలీసులు దాదాపు ఆరు నెలలకు పైగా సుదీర్ఘంగా 'ఆపరేషన్ దాహోద్' పేరుతో గాలించి పూర్తి సమాచారం సేకరించారు. వారి కోసం గుజరాత్‌కు వెళ్లారు. దినేశ్ అనే ముఠా సభ్యుడిని పట్టుకున్నారు. అతడు ఇచ్చిన సమాచారంతో గుజరాత్‌లోని దాహోద్ జిల్లా గర్బాద్ మండలం సహద గ్రామంలో వేట కొనసాగించినా దొంగల ఆచూకీ దొరకలేదు. వారికోసం ఎల్బీనగర్ ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్‌తోపాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు నిరంతరం నిఘాపెట్టారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు.

**హైదరాబాద్‌లో దొరికారు**

గుజరాత్‌లోని ప్రత్యేక బృందాలు ఇచ్చిన సమాచారంతో రాచకొండ పోలీసులు నిఘా పెంచారు. ఇటీవల హైదరాబాద్ ఆదిభట్ల పోలీసుస్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ సమీపంలో ఉన్న పొదల్లో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. పాపిలాన్ టెక్నాలజీ సాయంతో వారి వేలి ముద్రలను సేకరించగా కిషన్ బధియా, రావోజీ బధియా, భారత్ సింగ్‌గా గుర్తించారు. వారికి నేర చరిత్ర ఉన్నదని తేలింది. వారికి తెలుగు రాకపోవడంతో అంతర్రాష్ట్ర ముఠాగా భావించినా.. విచారణలో వారు చెడ్డీ గ్యాంగ్‌గా తేలింది. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది, హైదరాబాద్‌లో ఒకటి, సైబరాబాద్‌లో నాలుగు, ఏపీలో 15 మొత్తంగా 28 నేరాలకు పాల్పడినట్టు వారు ఒప్పుకున్నారు. వీరు రైలులో వచ్చి చెట్ల పొదల్లో తలదాచుకొని, తాళం వేసి ఉన్న ఇండ్లల్లో దూరి చోరీ చేసి తిరిగి వెళ్తుంటారు. గుజరాత్‌లోని సహద గ్రామంలో ఇలాంటి ముఠాలు నాలుగు ఉన్నాయి. దినేశ్, సురేశ్ రాంజీ, కిషన్ ఈ ముఠాలకు నాయకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం రాచకొండ పోలీసులకు కిషన్ ముఠా దొరికింది. వీరి నుంచి రూ.3.50 లక్షలు విలువ చేసే 10 తులాల బంగారం, కిలో వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ గ్యాంగ్‌ను పట్టుకున్న సిబ్బందికి సీపీ మహేశ్‌భగవత్ రివార్డులు అందజేశారు. కార్యక్రమం లో క్రైం డీసీపీ నాగరాజు, ఎస్‌వోటీ అదనపు డీసీపీ రఫీక్ పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు

## నేటినుంచి